నేర నియంత్రణకు కృషి చేయాలి

ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్

హోంగార్డు సంజీవను సన్మానిస్తున్న ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్

మహబూబాబాద్, మార్చి 10: శిక్షణ పొందిన సైబర్ వారియర్స్ నేరాలను నివారించాలని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ సూచించారు. సైబర్ నేరగాళ్ల ఆటకట్టించేందుకు ప్రతి పోలీస్‌స్టేషన్‌లో ఒక సైబర్ వారియర్ ఉండేలా సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్సై కరుణాకర్ ఆదివారం జిల్లా కేంద్రం లోని టౌన్ పోలీస్‌స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్‌లో కొంతమంది పోలీసులకు ఒక రోజు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సైబర్ నేరానికి సంబంధించిన దరఖాస్తు పోలీస్‌స్టేషన్‌కు రాగానే కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టాలన్నారు. సైబర్ క్రైమ్ ద్వారా ఆర్థికంగా నష్టపోయిన బాధితులు ముందుగా నేషనల్ సైబర్‌క్రైమ్ విభాగం హెల్ప్‌లైన్ నంబర్ 1930కు సమాచారం అందించేలా అవగాహన కల్పించాలన్నారు. ఈ సమాచారం ద్వారా సైబర్‌క్రైమ్‌కు గురైన ఖాతాల నుంచి సైబర్ నేరగాళ్లు ఖాతాలకు మళ్లించిన నగదును తిరిగి బాధితులకు అందజేసే అవకాశం ఉంటుందన్నారు. సైబర్ నేరాలపై వచ్చే ఫిర్యాదులను నేషనల్ సైబర్‌క్రైమ్ రిపోర్టింగ్(ఎన్‌సీఆర్పీ), సైకాప్స్ పోర్టల్(సీఐ సీఏపీఎస్)లో నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. గార్ల మండలం రాజుతండాకు చెందిన రఘురామ్‌కు సైబర్ నేరగాళ్లు ఫోన్ చేసి బజాజ్ ఫైనాన్స్ నుంచి లోన్ ఇస్తామని, రిజిస్ట్రేషన్, ప్రాసెసింగ్ ఫీజు చెల్లిస్తే మంజూరు చేస్తామని నమ్మబలికి రూ.48,249 ఆన్‌లైన్ ద్వారా కాజేశారు. ఆ తర్వాత తాను మోసపోయానని గుర్తించిన రఘురామ్ వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. విచారణ చేపట్టిన పోలీసులు 1930కు కాల్ చేసి నేరగాడి అకౌంట్‌ను ఫ్రీజ్ చేశారు. దీంతో కొన్ని రోజుల్లోనే బాధితుడి కోల్పోయిన సొమ్ము రికవరీ చేసి అందజేశారు.

శేష జీవితాన్ని ఆనందంగా గడపాలి: ఎస్పీ

పోలీసులు తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ సూచించారు. ఆదివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఉద్యోగ విరమణ పొందిన ఎం సంజీవకు ఆయన మెమెంటో అందజేసి సన్మానించారు.

స్వామివారికి పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్

మల్లికార్జునస్వామి ఆలయంలో పూజలు

కేసముద్రం, మార్చి 10: మండలంలోని ధన్నసరి గ్రామంలో ఉన్న మల్లికార్జునస్వామి దేవాలయంలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ పూజలు చేశారు. శివరాత్రిని పురస్కరించుకొని ధన్నసరి మల్లికార్జునస్వామి దేవాలయంలో ఆదివారం బండ్లు తిరుగుట కార్యక్రమాన్ని నిర్వహించగా, శంకర్‌నాయక్ పాల్గొన్నారు. ఆయన వెంట జడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ రవీందర్‌రెడ్డి, మండల మాజీ అధ్యక్షుడు హరీశ్‌నాయక్, ఎంపీటీసీ గుజ్జునూరి రాజు, మాజీ సర్పంచ్‌ల కొండ్రెడ్డి శ్రీవాణి, ఎన్న మల ప్రభాకర్, కదిర స్రవంతి, నాయకులు ఘనపారపు రమేశ్, కముటం శ్రీనివాస్, నరేశ్, సంకపల్లి శ్రీనివాస్‌రెడ్డి, భీమానాయక్, ప్రకాశ్, రవినాయక్ ఉన్నారు.

కార్యక్రమంలో విద్యార్థులతో మాట్లాడుతున్న ఏసీపీ నర్సయ్య

ఉత్తమ ఫలితాలు సాధించండి

తొర్రూరు, మార్చి10 : పదో తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య అన్నారు. ఆదివారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నితిన్ భవన్‌లో 45 రోజుల పాటు జరిగే 10వ తరగతి పరీక్షల అధ్యయన శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. విద్యార్థులకు జీవిత ఘట్టం మలుపు 10వ తరగతి మార్కుల ఆధారంగానే ఉంటుందని, పరీక్షలకు 50 రోజుల ముందుగానే ఫౌండేషన్‌కు వచ్చి శిక్షణ పొందడం విద్యార్థుల అదృష్టమన్నారు. మంచి ఆలోచనతో ప్రభుత్వ విద్యార్థుల కోసం 45 రోజుల పాటు భోజనం, వసతి కల్పించి 19 సంవత్సరాలుగా వేలాది పిల్లలకు చదువు చెప్పిస్తున్న వందేమాతరం ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జగదీశ్, వందేమాతరం ఫౌండర్ రవీంద్ర, కార్యదర్శి మాధవరెడ్డి, హరీశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-311806

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

రోడ్డు ప్రమాదంలో లారీడ్రైవర్ మృతి

షబ్బీర్(ఫైల్)

ఇనుగుర్తి, మార్చి10: రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి చెందిన ఘటన శనివారం రాత్రి జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ షబ్బీర్(32) లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో గ్రానైట్స్ లోడ్ చేసుకొని తిరిగి వస్తుండగా మార్గమధ్యలో ఘాట్‌రోడ్డులో బండరాయిని ఢీకొట్టాడు. దీంతో గ్రానైట్ రాళ్లు క్యాబిన్‌పై పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. మృతుడికి భార్య, 8 ఏళ్ల కుమార్తె ఉన్నది. షబ్బీర్ మరణంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి.

ముగ్గురిపై కేసు నమోదు

మహబూబాబాద్ రూరల్, మార్చి 10: విధులకు ఆటంకం కలిగించడం ఘటనలో ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు టౌన్ సీఐ దేవేందర్ తెలిపారు. పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఉదయం సైనిక్ ప్రవేశ పరీక్ష నిర్వహించారు. తమ పిల్లలను పరీక్ష కేంద్రానికి తీసుకొచ్చిన హెచ్ కృష్ణ, టీ వెంకన్న, జీ మోహన్ అక్కడ విధుల్లో ఉన్న కానిస్టేబుల్ విధులకు ఆటంకం కలిగించడంతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కానిస్టేబుల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

పోలింగ్ స్టేషన్ల పరిశీలన

కేసముద్రం, మార్చి 10: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతిరావు, రూరల్ సీఐ సర్వయ్య, ఎస్సై వంశీధర్ మండలంలోని పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేవిధంగా ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ముందు జాగ్రత్త చర్యలో భాగంగా పరిశీలించినట్లు తెలిపారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

ఎన్‌హెచ్ఎం స్కీంలో పని చేస్తున్న వైద్య సిబ్బంది వేతనాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలి. మూడు నెలలుగా వేతనాలు అందక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు. ఇల్లు గడవని పరిస్థితి నెలకొన్నది. ఇప్పటికే స్టేట్ ఎన్‌హెచ్ఎం అధికారులు, డీఎంహెచ్‌వో, ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు అందజేశారు. అయినా ప్రభుత్వం స్పందించడం లేదు. ఇకనైనా ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తగా ఉన్న 20వేల మంది సిబ్బందితో ఆందోళన చేపడుతాం.

–ఎండీ రుక్నుద్దీన్ (ఎన్‌హెచ్ఎం కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి)

ఆందోళన చేస్తున్న ఎన్‌హెచ్ఎం వైద్య సిబ్బంది (ఫైల్)

ఎన్‌హెచ్ఎం సిబ్బంది వేతన వెతలు

- మూడు నెలలుగా వేతనాలు పెండింగ్
- కుటుంబాలు గడవక ఇబ్బంది పడుతున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు
- ఆందోళనలు, వినతి పత్రాలు ఇచ్చినా పట్టించుకోని ప్రభుత్వం
- జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న 505 మంది ఉద్యోగులు

బయ్యారం, మార్చి 10: సకాలంలో వేతనాలు అందక నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్ఎం)లో విధులు నిర్వర్తిస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో నేషనల్ హెల్త్ మిషన్ స్కీం కింద 2006-23 వరకు జిల్లాలో 505 మందిని వైద్యులు, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంటెండర్లు, ఎల్‌టీ, ఫార్మాసిస్టులు, డేటా ఎంటీఆపరేటర్లు, డీపీఎంయూలు, ఎంఎల్‌హెచ్‌పీ వంటి క్యాడర్లకు నియమించారు. వీరికి రూ.6వేల నుంచి రూ.లక్షా 50వేల వరకు వేతనాలను ఇస్తున్నారు. ఇందులో 60శాతం కేంద్రం, 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరిస్తున్నది. ప్రభుత్వ వైద్యం పల్లె ప్రజలకు అందించడంలో వీరిది కీలక పాత్ర..

అయితే, కేసీఆర్ ప్రభుత్వ హయాంలో వీరికి ప్రతి నెలా మొదటి వారంలోనే వేతనాలు అందేవి. కానీ, కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం వీరి గోడును పట్టించుకోవడం లేదు. వేతనాలు ఇవ్వడంలో జాప్యం చేస్తున్నది. నవంబర్, డిసెంబర్, జనవరి నెలలకు సంబంధించిన వేతనాలు ఇప్పటికీ అందక పోగా, మార్చి 20 తేదీ వస్తే నాలుగు నెలల వేతనాలు పెండింగ్‌లో పడనున్నాయి. దీంతో ఎన్‌హెచ్ఎంలో పని చేస్తున్న వైద్య సిబ్బంది ఆర్థికంగా ఇబ్బందిపడుతున్నారు. మూడు నెలలుగా వేతనాలు అందకపోవడంతో ఇంటి అద్దె, ఈఎంఐ, నిత్యావసర వస్తువుల కొనుగోలు వంటి అవసరాలకు అప్పులు చేయాల్సి వస్తుందని ఆవేదన చెందుతున్నారు. గత్యంతరం లేక దశల వారీగా ఆందోళనలు చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదంటున్నారు. ఫిబ్రవరి 16న స్టేట్ ఎన్‌హెచ్ఎం కార్యాలయం ఎదుట, మార్చి 7న మానుకోట జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, డీఎంహెచ్‌వో అంబరీష్‌కు అందజేశామన్నారు. ప్రస్తుతం జిల్లా ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇస్తున్నట్లు ఎన్‌హెచ్ఎం ఉద్యోగులు తెలిపారు. తమ పెండింగ్ వేతనాలు, పీఆర్సీని వెంటనే చెల్లించాలని, హిమాచల్‌ప్రదేశ్, ఢిల్లీ, హర్యానా, పంజాబ్, ఒడిశా వంటి రాష్ట్రాల్లో రెగ్యులర్ చేసినట్లు తమకు కూడా ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

డీఎంహెచ్‌వోకు వినతిపత్రం అందిస్తున్న వైద్యసిబ్బంది (ఫైల్)

నేడు బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం

కురవి, మార్చి 10 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం ఓం ఫంక్షన్‌హాల్‌లో మండల విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు మండల అధ్యక్షుడు తోట లాలయ్య తెలిపారు. సోమవారం మధ్యాహ్నం 12:30 గంటలకు జరిగే ఈ సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, ఎంపీ కవిత, డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ హాజరవుతారని, కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతా..

వెంకటేశ్వర్‌రెడ్డి

దంతాలపల్లి, మార్చి 10: తాను బీఆర్ఎస్ పార్టీ మారుతున్నట్లు సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు నిజం కాదని, తాను బీఆర్ఎస్‌లోనే కొనసాగుతానని జడ్పీ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. తన బంధువైన నూకల నరేశ్ రెడ్డి ఇంటికి వెళ్లినంత మాత్రాన తాను బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు సోషల్ మీడియాలో వస్తున్న కథనాల్లో నిజం లేదన్నారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ నాయకత్వంలోనే పనిచేస్తానన్నారు.

బావిలో పడి రైతు మృతి

కేసముద్రం, మార్చి 10: ప్రమాదవశాత్తు బావిలో పడి రైతు మృతి చెందిన ఘటన మండలంలోని ధన్నసరి గ్రామ శివారు రేకుల తండాలో జరిగింది. ఎస్సై వంశీధర్ కథనం ప్రకారం.. తండాకు చెందిన కేలోత్ వెంకన్న (40) ఆదివారం ఉదయం బావి వద్దకు వెళ్లి ఇంటికి రాకపోవడంతో ఆయన కుమారుడు బావి వద్దకు వెళ్లి చూడగా బావి లోపడి మృతిచెంది ఉన్నాడు. ప్రమాదవశాత్తు జారి బావిలో పడగా, అందులో తక్కువ నీరు ఉండడంతో బలమైన గాయాలు తగిలి మృతిచెంది ఉంటాడని భావిస్తున్నట్లు తెలిపారు. మృతుడికి భార్య బుజ్జి, ఇద్దరు కుమారులు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఆలయంలో తొలిసారి మంత్రసహిత సూర్యనమస్కారాలు

గంటన్నర పాటు ఒంటికాలిపై పాపయ్యశాస్త్రి పూజ

ఒంటికాలిపై సూర్య నమస్కారాలు చేస్తున్న పాపయ్య శాస్త్రి

కురవి, మార్చి 10 : భద్రకాళీ సమేత వీరభద్రస్వామి కల్యాణ బ్రహ్మోత్సవాల్లో తొలిసారి మంత్రసహిత సూర్య నమస్కారాలను ఆలయ ముఖ మండపంలో నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థాన ఆచార్యుడు పాపయ్య శాస్త్రి ముఖ మండపంలో సూర్యయంత్రాన్ని వేసి, మంత్రాలతో ఆవాహనం చేసి పూజాధికాలు నిర్వహించారు. వేదపండితులు బాలకృష్ణ, శ్రీకాంత్, చిరంజీవి 108 మంత్రాలను ఉచ్చరించగా, పూజలు కొనసాగాయి. ఆలయ చైర్మన్ కొర్ను రవీందర్ రెడ్డి దంపతులు పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాపయ్య శాస్త్రి మాట్లాడుతూ... మహబూబాబాద్ జిల్లా కేంద్రంతో తనకు విడదీయరాని అనుబంధం ఉందని, తన తండ్రి రైల్వే ఉద్యోగి కావడంతో మహబూబాబాద్‌లో ఉన్నట్లు వివరించారు. యోగాసనం, ప్రాణాయామం, మంత్రం, ధ్యానం అన్ని కలిస్తేనే సూర్యనమస్కారం అని అన్నారు. గంటన్నర పాటు ఒంటికాలిపై మంత్రోచ్చారణలతో ఆచార్యుడు పాపయ్యశాస్త్రి సూర్య నమస్కారాలు చేశారు. ఈ కార్యక్రమంలో పూజారులు అనిల్, రెడ్యాల శ్రీను, పుణ్యమూర్తి, టీ విజయ్, విజయ్, అభిలాష్, రమేశ్, మాజీ ఎంపీటీసీ వద్దుల శోభాసురేందర్‌రెడ్డి దంపతులు, పాలకమండలి సభ్యులు దొంగల జనార్దన్‌రెడ్డి, శ్రీనివాస్, చిన్నం గణేశ్ పాల్గొన్నారు.

కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎంపీ కవిత

మృతుడి కుటుంబానికి పరామర్శ

మహబూబాబాద్ రూరల్, మార్చి 10: మండలంలోని పర్వతగిరి గ్రామానికి చెందిన చేవెళ్ల కట్టయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులను ఆదివారం ఎంపీ మాలోత్ కవిత పరామర్శించారు. ఆమె వెంట జడ్పీ కో ఆప్షన్ సభ్యులు మహబూబ్ పాషా, మూలగుండ్ల వెంకన్న, ఎడ్ల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

కీర్తనారెడ్డికి విమెన్ ఐకాన్ అవార్డు

మహబూబాబాద్ రూరల్, మార్చి 10 : మహబూబాబాద్ పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు, అమ్మ దీవెన చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సంకెపల్లి కీర్తనారెడ్డికి విమెన్ ఐకాన్ అవార్డు లభించింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో పిలంత్రోఫిక్ సొసైటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ సురభివాణి చేతుల మీదుగా ఆమె అవార్డు అందుకున్నారు. సాహిత్య సేవారంగంలో కృషి చేసిన వారికి ఈ అవార్డు అందిస్తారు.



అవార్డు అందుకుంటున్న కీర్తనారెడ్డి

ఓటమికి భయపడే నాయకుడిని కాదు

- మున్ముందు బీఆర్ఎస్‌కు మంచి రోజులు
- హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం
- మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

నర్సింహులపేట: సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

దంతాలపల్లి, మార్చి 10 : ఓటమికి భపడే నాయకుడిని కాదని, తన 45 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు చేశానని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో భాగంగా ఆదివారం మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ, నిత్యం అందుబాటులో ఉంటానన్నారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. డిసెంబర్ 9 రూ.2 లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పిన రేవంత్‌రెడ్డి, మూడు నెలలు దాటినా దాని ఊసే లేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటి వరకు రైతులకు రైతుబంధు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. కాళేశ్వరంలో ఉన్న 10 టీఎంసీల సాగునీటిని కాంగ్రెస్ ప్రభుత్వం వృథాగా వదిలేయడంతో రైతులకు సాగునీరు అందక, పంటలు ఎండిపోతున్నట్లు తెలిపారు. రానున్న రోజులు బీఆర్ఎస్ పార్టీ వేనని, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ నెల 15న మండల స్థాయిలో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం ఉంటుందని, అన్ని గ్రామాలు, తండాల నుంచి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ధర్మారపు వేణు, నాయకులు వొలాద్రి మల్లారెడ్డి, కిశోర్‌కుమార్, దుబ్బాకుల వెంకన్న, వెంకట్‌రెడ్డి, రమణారెడ్డి, యాకన్న, మాజీ సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కవితను భారీ మెజార్టీతో గెలిపించాలి

నర్సింహులపేట: వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ అభ్యర్థిగా ఉన్న మాలోత్ కవితను భారీ మెజార్టీతో గెలిపించాలని డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. మండల కేంద్రంలోని వేంకటేశ్వర దేవస్థానం ప్రాంగణంలో ఆదివారం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, ఇప్పుడు వాటిని అమలు చేయడంలో విఫలమైందన్నారు. రైతులకు సాగు నీరు అందక ఒక్క డోర్నకల్ నియోజకవర్గంలోనే 50వేల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నట్లు తెలిపారు. ప్రజలకు మంచి జరగాలంటే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ నెల 14న నిర్వహించనున్న పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో జడ్పీ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు దేవేందర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వెంకన్నకు మాజీ ఎమ్మెల్యే నివాళి

కురవి: మండలంలోని కందికొండ గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్త జటంగి వెంకన్న(35) శనివారం రాత్రి గుండె పోటుతో మృతిచెందాడు. ఆదివారం మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట జిల్లా నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, మండల అధ్యక్షుడు తోట లాలయ్య, యూత్ రాష్ట్ర నాయకులు గుగులోత్ రవినాయక్, మాజీ ఎంపీపీ గుడిబోయిన రామచంద్రయ్య, బండి మాదవ్, యతిరాజు, బోడశ్రీను, మెట్టు ఉప్పలయ్య, ధన్‌సింగ్, వడ్డూరి మహేశ్, గ్రామ అధ్యక్షుడు కొల్లూరి సురేశ్, దస్రు, నర్సింహా, వెంకన్న, గిరి, వెంకటేశ్వర్లు, కొర్ని సృజన్ ఉన్నారు.

సరస్వతి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న గురువులు, విద్యార్థులు

ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం

ఇనుగుర్తి, మార్చి10 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వవిద్యార్థుల సమ్మేళనాన్ని 1993-1994 సంవత్సరం విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఒకటి నుండి పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో కలుసుకుని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సరదాగ గడిపారు. తమ బ్యాచ్ గుర్తుగా రూ.70వేలతో ఏర్పాటు చేసిన సరస్వతీ మాత విగ్రహాన్ని గురువులతో కలిసి పాఠశాల ఆవరణలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గురువులు కర్ర శ్రీనివాస్‌రెడ్డి, కన్న సాంబయ్య, రెహ్మాన్, నారాయణ, సత్తయ్య, వేములపల్లి శ్రీరాములు, విజయలక్ష్మి, రవీందర్, చారి, పాఠశాల ప్రస్తుత పీఈటీ కొమ్ము రాజేందర్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

కేసముద్రంలో అ'పూర్వ' కలయిక

కేసముద్రం: మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 2002-03 విద్యా సంవత్సరంలో10వ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం అమినాపురంలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని సంతోషంగా గడిపారు. పూర్వ విద్యార్థులు నద్దునూరి అశోక్ స్టాలిన్, మిట్టగడుపుల మహేందర్, చిట్ల సంపత్, లింగాల నేతాజీ, ముదిగిరి సాంబయ్య, భూక్య బాలు, గొట్టం లవన్, బోడ బాలరాజు, చిలువేరు సాయి పాల్గొన్నారు.

గోల్డెన్ జూబ్లీ సన్నాహక సమావేశం

- రూ.10లక్షల విరాళం ప్రకటించిన 1995-96 బ్యాచ్ పూర్వ
- విద్యార్థులు గౌరవ అధ్యక్షుడి బియ్యాల దేవేందర్‌రావు

నెల్లికుదురు, మార్చి 10 : మండలంలోని మునిగలవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 50 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా ఏప్రిల్ 19, 20, 21 తేదీల్లో గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు నిర్వహించనున్నట్లు గోల్డెన్ జూబ్లీ ఉత్సవాల గౌరవ అధ్యక్షుడు బియ్యాల దేవేందర్‌రావు తెలిపారు. ఉత్సవాల నిర్వహణ కోసం ఆదివారం హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉత్సవాల నిర్వహణ ప్రణాళిక, ఆర్థిక సహకారం, చేయాల్సిన పనులు, నిర్వహించాల్సిన కార్యక్రమాలపై చర్చించుకున్నట్లు తెలిపారు. 1995-96 విద్యా సంవత్సరంలో ఆ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు ఉత్సవాల నిర్వహణ కోసం రూ. 10 లక్షలు విరాళంగా ఇస్తున్నట్లు ప్రకటించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న దేవేందర్‌రావు

సావిత్రీబాయి ఆశయాలను సాధించాలి

మహబూబాబాద్, మార్చి 10 : భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయి పూలే అని, ఆమె ఆశయాలను సాధించాలని మా అసోసియేషన్ అధ్యక్షుడు బొడ్డుపల్లి ఉపేంద్రం అన్నారు. ఆదివారం సావిత్రీబాయి వర్ధంతి సందర్భంగా 27వ వార్డులోని బొడ్డుపల్లి నివాసంలో కార్యక్రమం నిర్వహించారు. 27వ కౌన్సిలర్ ఎండీ ఫరీద్, బొడ్డుపల్లి రజితాఉపేంద్రం, టీపీసీసీ అధికార ప్రతినిధి ఉదయ్‌చందర్, పట్టణ అధ్యక్షుడు అంజయ్య, సంజీవరావు, మల్లయ్య, న్యాయవాది దర్శనం రామకృష్ణ, ఇనుగుర్తి సుధాకర్, పొన్నాల యుగేంధర్, ఇందు